

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | వెల : 4/-



# రణరంగం

- అసెంబ్లీ వద్ద తోపులాట..తీవ్ర ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య వాగ్వాదం
- అక్కడే బైఠాయించి బీఆర్ఎస్ నిరసన..నినాదాలు
- తోపులాటలో కిందపడిన నేతలు.. జగదీశ్‌రెడ్డికి అస్వస్థత
- మహిళా నేతల ఆవేదన.. విలపించిన సునీతా లక్ష్మారెడ్డి
- హరీశ్, కేటీఆర్ సహా నేతల అరెస్టు.. తెలంగాణ భవన్‌కు తరలింపు
- బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన హరీశ్‌రావు



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డు కోవడం తోపులాటకు దారితీసింది. నేతలు కింద పడిపోవడం, అస్వస్థతకు గురికావడం, నిరసనలు, నినాదాలు, అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలకు దారి తీసింది. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ మండిపడింది. సభలో అడుగు పెట్టక ముందే తమను అడ్డుకుని, తమ పార్టీ సభ్యులపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించింది. పోలీసులు తమపై అనుచితంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసికారని, చీరలు లాగారనే ఆరోపణలతో వివాదం మరింత ముదిరింది. ఇది శాసనసభా? కౌరవసభా? అని బీఆర్ఎస్ నిలదీసింది. మరోవైపు పోలీసులతో జరిగిన వాగ్వాదం సందర్భంగా శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార పక్షం మండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. సదరు సభ్యుడితో రాజీనామా చేయించి, ప్రతిపక్ష నేత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమపై జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని, హోంమంత్రిగానూ వ్యవహరిస్తున్న ఆయనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని ఆ పార్టీ బహిష్కరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళుతున్న క్రమంలో చోటుచేసుకున్న ఘటనలు అధికార కాంగ్రెస్, విపక్ష - మిగతా3లో


## ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దన్న హైకోర్టు
- అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై నివేదిక ఇవ్వాలని హోంశాఖకు నోటీసులు




హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని హైకోర్టు పోలీసును ఆదేశించింది. అసెంబ్లీ నిబంధనలను ఎమ్మెల్యేలు ఉల్లంఘిస్తున్నట్లు స్పీకర్ భావిస్తే, సభాపతిగా ఆయన తగిన చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు పేర్కొంది. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేతో పాటు ఇతర ఎమ్మెల్యేలతో అనుచితంగా ప్రవర్తించిన పోలీసులెవరో గుర్తించి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. హోంశాఖ జీపీకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది. - మిగతా3లో



కీలక ప్రతిపాదనలకు

## రక్షణ శాఖ పచ్చజెండా

- రూ.1.10 లక్షల కోట్లతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లు
- రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం

## చర్చకు మేం సిద్ధం

- అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి
- ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదన్న ముఖ్యమంత్రి
- ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ఆవేదన
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్

స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్? ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు. వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌కు - మిగతా3లో

## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

- ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ నోరెత్తడం లేదని వ్యాఖ్య
- సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణసభలో సీఎం




ప్రైవేటు రంగానికి

## ప్రోత్సాహం

- ఇస్రో ఒక్కటే అది చేయలేదు
- కచ్చితంగా ప్రైవేటు భాగస్వామ్యం అవసరం
- భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించడంలో పరిశ్రమల పాత్ర పెరగాలి
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కీలక వ్యాఖ్యలు

## ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉంది

- ద్రవ్యోల్బణం పండుగల ఆనందాన్ని దెబ్బతీస్తోంది : కాంగ్రెస్
- మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోందని జైరాం రమేశ్ ఫైర్



## ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ
- రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపునకు ఈసీ నిర్ణయం
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7 వరకు పొడిగింపు
- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ



హైదరాబాద్


రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఉపసమనంగా భావించాలి. మొదటి నుంచి గందరగోళంగానే : తెలంగాణలో ఓటర్ల జాబితా- మిగతా3లో

# కీలక ప్రతిపాదనలకు రక్షణ శాఖ పచ్చజెండా

దేశ త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏకంగా 1.10 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ పలు కీలక ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యానికి అనుగుణంగా ఆమోదం పొందిన ప్రతిపాదనల్లో 98 శాతం దేశీయ రక్షణ రంగ సంస్థల నుంచే కొనుగోళ్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

**రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర**

సాయుధ దళాల ఆధునీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని ‘సంస్కరణల సంవత్సరం’గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలాంటి పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యానికి అవసరమైన ఆయుధ పరికరాల సేకరణకు పచ్చజెండా ఊపింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఏకంగా రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదముద్ర వేసింది.



డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో భారత సైన్యానికి అవసరమైన కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ రెక్కీ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలు కలుషితమైన ప్రాంతాలను గుర్తించి, పర్యవేక్షించడంతో పాటు మార్కింగ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అత్యంత క్లిష్టమైన సరిహద్దు భూభాగాల్లో దళాల వేగవంతమైన కదలికలు, లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్ కోసం హై మొబిలిటీ వెహికల్స్ కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రువులకు ముకుతాడు వేసేలా సవాలుతో కూడిన ప్రాంతాల్లో అత్యంత వేగంగా, సమర్థవంతంగా మందుపాతరలను అమర్చేందుకు సెల్ఫ్-ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్ కొనుగోలుకు సైతం ఆమోదముద్ర వేసింది. యుద్ధ సమయాల్లో క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో అత్యంత సంక్లిష్టమైన మిషన్లలో కీలకంగా వ్యవహరించే అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్రాల్ ట్యాంకులు, సర్వత్ర బ్రిడ్జ్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది.

**ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు**

భారత నావికాదళం కోసం ‘ఆరుద్ర’ రాడార్లతో పాటు మెరైన్ గ్యాస్ టర్బైన్ల రూపకల్పన, అభివృద్ధి, కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. వివిధ నావల్ ఎయిర్ స్టేషన్లలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకలకు ఇంధన సిస్టమ్‌గా పనిచేసే మెరైన్ గ్యాస్ టర్బైన్ల కొనుగోలుతో ఇంజిన్ల విషయంలో విదేశీ సంస్థలపైన ఆధారపడటం తగ్గుతుందని రక్షణ శాఖ స్పష్టం చేసింది.

**98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరణ**

భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల యుద్ధ సామర్థ్యాన్ని పెంచే పలు ప్రతిపాదనలకు సైతం డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రుదేశాల నిఘా రాడార్లను సమర్థంగా అడ్డుకునే గ్రౌండ్-బేస్డ్ మల్టీ-పర్పస్ జామర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణ వ్యవస్థల భద్రతను డిజిటలైజ్ చేస్తూ ‘డిఫెన్స్ ఫోర్సెస్ సెక్యూర్ యాక్సెస్ కార్డ్’ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఏసీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా దళాల్లో ఇప్పటివరకు ఉన్న పాత పేపర్ గుర్తింపు కార్డులు, పాస్‌లు, పర్మిట్ల స్థానంలో పరస్పరం పనిచేసే అత్యాధునిక స్మార్ట్ కార్డులను అమలు చేయనున్నారు. ఈ కొనుగోలులో 98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరించనున్నట్లు రక్షణ శాఖ స్పష్టం చేసింది. తద్వారా ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యానికి మరింత ఊతమిస్తుందని వెల్లడించింది.

# ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం

భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించేందుకు మన దేశీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థల భాగస్వామ్యం మరింత పెరగాలని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పిలుపునిచ్చారు. ఉపగ్రహాలకు, ప్రయోగాలకు పెరుగుతున్న డిమాండ్‌ను కేవలం ఇస్రో ఒక్కటే తీర్చలేదు అని ఆయన నొక్కి చెప్పారు. నేడు ప్రైవేటు రంగ భాగస్వామ్యం, సాంకేతిక పురోగతి, ప్రతిష్ఠాత్మక మిషన్లు, అంతర్జాతీయ సహకారంతో కూడిన కొత్త దశలోకి భారత అంతరిక్ష కార్యక్రమం అడుగుపెడుతోందని వి.నారాయణన్ పేర్కొన్నారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పో 2026 (9వ ఎడిషన్)లో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

“ప్రస్తుతం అంతరిక్షంలో మనకు సంబంధించిన అసెట్స్? (ఉపగ్రహాలు) 56 మాత్రమే ఉన్నాయి. కానీ మన అవసరాలు తీర్చేందుకు ఇంకా చాలా ఉపగ్రహాలు కావాల్సి ఉంది. రానున్న 6-7 ఏళ్లలో కనీసం 200 నుంచి 300 ఉపగ్రహాలను తయారు చేసి ప్రయోగించాల్సి ఉంది. ఈ పనిని కేవలం ఇస్రో మాత్రమే చేయలేదు.”



ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సంస్కరణలను తీసుకువచ్చిందని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రైవేటు అంతరిక్ష కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వడానికి ఇన్?-స్పేస్? (×చీ-ూూూజవ) సంస్థ పనిచేస్తోందన్నారు. అలాగే వాణిజ్య పురోగతికి మద్దతు ఇవ్వడంలో ‘న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్? ‘ (ఎన్?ఎస్?ఐఎల్?) కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. భారత అంతరిక్ష రంగానికి దేశీయ పరిశ్రమలు అందిస్తున్న సహకారాన్ని నారాయణన్? కొనియాడారు. ఒక రాకెట్ ప్రయోగానికి అయ్యే బడ్జెట్లో దాదాపు 80 శాతం నిధులు భారతీయ పరిశ్రమలకే వెళ్తాయని ఆయన గుర్తు చేశారు. “పీఎస్?ఎల్?వీ, జీఎస్?ఎల్?వీ, ఎల్?వీఎం3 లాంటివాటి తయారీకి అయ్యే బడ్జెట్లో 80 శాతం భారతీయ పరిశ్రమలకే వెళ్తుందని మీరు అర్థం చేసుకోవాలి. భారత అంతరిక్ష కార్యక్రమం సాధిస్తున్న విజయం వెనుక మన దేశీయ పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యం ఉందని మీరు గుర్తించాలి” అని ఆయన అన్నారు.

**ఎక్కువ ప్రయోగాలు చేయాల్సిందే!**

ప్రస్తుతం మన దేశంలో అంతరిక్ష రంగానికి సంబంధించి దాదాపు 450 స్టార్టప్? కంపెనీలు పనిచేస్తున్నాయని వి.నారాయణన్? పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయ స్టార్టప్ వ్యవస్థ ఎంతో బలంగా ఎదుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే భారతదేశం తన అంతరిక్ష లక్ష్యాలను చేరుకోవాలంటే, రాకెట్ ప్రయోగాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ‘నేను 1984లో ఇస్రోలో చేరినప్పుడు, మూడేళ్లకు ఒకసారి లేదా రెండేళ్లకు ఒకసారి రాకెట్ ప్రయోగించేవాళ్లం. కానీ ఇప్పుడు నెలకొక ప్రయోగం చేస్తున్నాం. అయితే ఇది సరిపోదు. మనం ఏడాదికి దాదాపు 50 ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి’ అని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రైవేటు రంగం భేష్?!**

ఇన్-స్పేస్? ఛైర్మన్? పవన్? గోయెంకా భారత్?లో ప్రైవేటు సంస్థలు అంతరిక్ష రంగంలో సాధిస్తున్న వేగవంతమైన పురోగతిని వివరించారు. 2014లో కేవలం ఒకే ఒక స్పేస్ స్టార్టప్? ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 450 దాటిందని ఆయన అన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రైవేటు రంగం నుంచి 160 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇస్రో, ప్రైవేటు పరిశ్రమలు, ఇన్?-స్పేస్? మధ్య పెరుగుతున్న భాగస్వామ్యానికి ‘స్కైరూట్? ఏరోస్పేస్?’ ఒక మంచి ఉదాహరణ అని గోయెంకా పేర్కొన్నారు. ఈ సంస్థ భారతదేశపు మొదటి ప్రైవేటను రాకెట్?ను అభివృద్ధి చేసి, కక్ష్యలోకి ఉపగ్రహాన్ని పంపే సామర్థ్యాన్ని సాధించిందని ఆయన గుర్తు చేశారు.

“ఈ భాగస్వామ్యమే భారతదేశానికి ఉన్న అసలైన బలం. 6 దశాబ్దాల ఇస్రో అనుభవం, నేడు ప్రైవేట్ రంగంతో చేతులు కలిపింది. ఇస్రో, ప్రైవేట్ సంస్థలు కలిసికట్టుగా ఎదుగుతున్నాయి. ఇస్రో, ఇన్?-స్పేస్?, ఎన్?ఎస్?ఐఎల్?, ప్రైవేటు కంపెనీలు, ఎంఎస్?ఎంఈలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులతో కూడిన ఒక పూర్తి స్థాయి అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను భారత్? నిర్మిస్తోంది” అని పవన్? గోయెంకా తెలిపారు. భారత కంపెనీలు తమ సేవల విలువను మరింత పెంచుకుంటూ, ప్రపంచ అవసరాలను తీర్చాలని కోరారు. అలాగే అంతర్జాతీయ కంపెనీలు భారతదేశాన్ని ఒక తయారీ, సాంకేతిక అభివృద్ధి, అంతరిక్ష భాగస్వామ్యాలకు ఒక ప్రధాన కేంద్రంగా చూడాలని ఆయన కోరారు.

# ప్రభుత్వం ‘అంకెల గారడీ’తో బిజీగా ఉంది

నిత్యావసరాల ధరల పెరుగుదల వేళ కేంద్రంలోని మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ద్రవ్యోల్బణం ‘హై-వోల్టేజ్ షాక్’ ఇప్పుడు పండుగల ఆనందాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని విమర్శించింది. ప్రభుత్వం ‘అంకెల గారడీ’తో బిజీగా ఉందని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్? వ్యాఖ్యానించారు. పండుగ షాపింగ్ సీజన్ ప్రారంభం కాకముందే పెరుగుతున్న ధరలు గృహ బడ్జెట్లపై భారం మోపాయని పేర్కొన్న ఒక మీడియా నివేదిక స్క్రీన్‌షాట్‌ను ఆయన ఎక్స్‌లో షేర్ చేశారు.

“ద్రవ్యోల్బణం ‘హై వోల్టేజ్ షాక్’ ఇప్పుడు పండుగల ఆనందాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోంది. కేవలం మూడు వారాల్లోనే ఉల్లిపాయల ధరలు రెట్టింపు అయ్యాయి. చక్కెర ధర 25 శాతం పెరిగింది. కందిపప్పు, మినుములు, ఆవాలు, రిఫైన్?డ్ ఆయిల్ ధరలు కూడా పెరిగాయి. దీపావళికి ముందే బాదం, జీడిపప్పు, పిస్తా, ఎండుద్రాక్ష, వాల్‌నట్‌లు కూడా ఖరీదయ్యాయి. పాలు, చక్కెర ధరలు పెరగడంతో స్వీట్ల ధరలు కూడా నిరంతరం పెరుగుతున్నాయి. నెయ్యి, మసాలాల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే వంటగది, పండుగలు ఖరీదైనవిగా మారాయి. గృహ బడ్జెట్ ఇబ్బందుల్లో పడింది. ప్రజల జేబులపై పడుతున్న ఈ భారం మోదీ ప్రభుత్వానికి కనిపించడం లేదు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయకుండా, ప్రభుత్వం గణాంకాల గారడీతో దాని ప్రభావాన్ని దాచడంలో నిమగ్నమైంది. మోదీ గణాంకాల గారడీ ద్రవ్యోల్బణం ప్రభావాన్ని దాచలేరు. ప్రజలు ప్రతీదీ గమనిస్తున్నారు.”



పెరుగుతున్న ధరల రూపంలో దేశానికి “హై వోల్టేజ్ షాక్” ఇస్తోందని కేంద్రంపై కాంగ్రెస్ ఇప్పటికే తీవ్ర విమర్శలు గుప్పించింది. అలాగే “అహంకారపూరిత” మోదీ ప్రభుత్వం “గణాంకాల గారడీ”తో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తోందని పేర్కొంది. ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో నమోదైన 7.8 శాతం జీడీపీ (+ణూ) వృద్ధి రేటు “ఆర్థిక పునరుజ్జీవనానికి సంకేతం” కాదని ఆ పార్టీ తెలిపింది.

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వాయిదా జాప్యంపై కాంగ్రెస్ ఫైర్**

మరోవైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వాయిదా వేయడంలో జాప్యంపై కాంగ్రెస్ సోమవారం ప్రశ్నించింది. డీలిమిటేషన్ బిల్లులను ఆమోదించడానికే హోం మంత్రి అమిత్ షా సభలను వాయిదా వేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్? ఈ మేరకు ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. “పార్లమెంటును నిరవధికంగా వాయిదా వేసి నేటికి సరిగ్గా 25 రోజులు అయ్యింది. కానీ దానిని ఇంకా ప్రొరోగ్ చేయలేదు. సాధారణంగా నిరవధిక వాయిదా వేసిన 3-4 రోజుల తర్వాత ప్రొరోగేషన్ జరుగుతుంది. కానీ 2015 వర్షాకాల సమావేశాల్లో ఇది 28 రోజుల వ్యవధి ఉంది. లలిత్ మోదీ అంశంపై ఆందోళనలతో ఆ సమావేశాలు దాదాపు పూర్తిగా రద్దయ్యాయి. కానీ మోదీ ప్రభుత్వం జీఎస్టీ బిల్లులను బలవంతంగా ఆమోదింపజేయాలనే ఆశతో సమావేశాలను కొనసాగించింది. దానికి రాజ్యసభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం, కానీ అది వారికి లేదు. చివరికి, మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలతో మరింత అర్థవంతంగా సంప్రదించి చాలా ఆలస్యంగా బిల్లులను ఆమోదించాల్సి వచ్చింది. డీలిమిటేషన్ బిల్లులను ఆమోదం కోసం హోం మంత్రి ఇప్పటికీ లోక్‌సభలో తనకు ఇష్టమైన మూడింట రెండు వంతుల మెజారిటీ కోసం నానా తంటాలు పడుతుండటంతో 2026 వర్షాకాల సమావేశాలు వెంటిలేటర్‌పై ఉన్నాయి. ఆయన బెదిరింపులు, భయపెట్టే రాజకీయాలు హద్దులు దాటాయన్న వాస్తవాన్ని అంగీకరించడానికి ఇంకెంత కాలం పడుతుంది?” అని జైరాం రమేశ్? అన్నారు.

## మోదీ సభ కోసం తొలిసారి ‘బుక్ మైషో’లో రిజిస్ట్రేషన్



భారత ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 8న గుజరాత్‌లోని వడోదరలో పాల్గొననున్న కార్యక్రమానికి ప్రజల నుంచి ముందుగానే విశేష స్పందన వచ్చింది. తొలిసారిగా ప్రధాని కార్యక్రమానికి ‘బుక్ మైషో’ ద్వారా ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేపట్టారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రారంభమైన గంటలోపే అందుబాటులో ఉన్న సీట్లన్నీ బుక్ అయిపోయాయి. ఆ తర్వాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నించడంతో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. ఈ సీట్ల బుకింగ్ తీరు మోదీ కార్యక్రమం పట్ల ప్రజలకు ఉన్న అపారమైన ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తోంది. నరేంద్ర మోదీ మంగళవారం వడోదరలో పర్యటించనున్నారు. నగరంలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇంకొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ ప్రోగ్రామ్ సీట్ల రిజిస్ట్రేషన్ కోసం తొలిసారి వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) బుక్ మైషోను ఉపయోగించింది. దీంతో ప్రధాని సభకు భారీగా స్పందన రావడం గమనార్హం.

## ‘నవంబర్ 30 కల్లా నివేదిక సమర్పించాల్సిందే’

**ఆరావళిపై కమిటీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్**

**ఆరు నెలల గడువు కోరిన హైపవర్ కమిటీ**

**నవంబర్ 30లోగా తుది నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశం**

**ఆలస్యం చేస్తే కమిటీని పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తామని హెచ్చరిక**




ఆరావళి పర్వత శ్రేణి పరిధి, నిర్వచనం, పరిరక్షణకు సంబంధించిన తుది నివేదికపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నివేదిక సమర్పించేందుకు మరో ఆరు నెలల గడువు కావాలని హైపవర్ కమిటీ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. నవంబర్ 30లోగా తుది నివేదికను సమర్పించాలని డెడ్‌లైన్ విధించింది. గడువులోగా నివేదిక ఇవ్వడంలో విఫలమైతే మొత్తం కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని హెచ్చరించింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, దాని పరిధి, పర్యావరణ పరిరక్షణ, ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని నెలల క్రితం కమిటీని ఏర్పాటు చేసింది. ఆరావళి ప్రాంతాన్ని ఏ విధంగా గుర్తించాలి? ఏ ప్రాంతాలను రక్షణ పరిధిలోకి తీసుకురావాలి? మైనింగ్‌పై ఎలాంటి నియంత్రణలు ఉండాలి? అనే అంశాలపై కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. తుది నివేదిక సమర్పించేందుకు కమిటీకి గతంలో ఇచ్చిన గడువు ఆగస్టు 31తో ముగిసింది. అయితే ఆ అంశంపై సమగ్రంగా, భవిష్యత్తులో కూడా సమర్థించగలిగే విధంగా నివేదిక సిద్ధం చేయాలంటే మరింత సమయం అవసరమని కమిటీ పేర్కొంది. అందులో భాగంగా మరో ఆరు నెలల గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. అయితే ఆ అభ్యర్థనపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం ఆ వ్యవహారాన్ని విచారించింది. కమిటీ కోరిన ఆరు నెలల గడువును ఇవ్వడానికి నిరాకరించింది. ఆరావళి అంశాన్ని మరింత కాలం వాయిదా వేయడం సరికాదని స్పష్టం చేసింది.

**‘రాత్రింబవళ్లు పనిచేయండి’**

కమిటీ అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసి నివేదిక సిద్ధం చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నవంబర్ 30వ తేదీలోగా తుది నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రెండు నెలల సమయంలో నివేదిక ఇవ్వలేకపోతే ప్రస్తుత కమిటీని పూర్తిగా రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఆరావళి అంశం ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహారాన్ని ఇకపై పెండింగ్‌లో ఉంచలేమన్న సంకేతాన్ని కోర్టు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక మధ్యంతర నివేదిక సిద్ధమైందని కోర్టుకు తెలిపారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి, మధ్యంతర నివేదిక కాకుండా తుది నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఆరావళి ప్రాంతంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా ప్రభావిత వర్గాలకు తగినంత సమయం ఇచ్చి వారి అభిప్రాయాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని, మరింత సమయం అవసరమవుతుందని కోర్టుకు చెప్పారు.

**‘గిరిజనుల అభిప్రాయాలు తీసుకోవాలి’**

అయితే రాజస్థాన్, గుజరాత్‌లలోని గిరిజన సమాజాలతో పాటు ఆరావళి ప్రాంతానికి సంబంధించిన అన్ని వర్గాల అభిప్రాయాలను కమిటీ తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. అవసరమైతే అత్యవసర అంశాలపై విడివిడిగా మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చని తెలిపింది. తద్వారా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలపై కోర్టు విడిగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, మైనింగ్ నియంత్రణపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. 2025 నవంబర్ 20న అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆరావళి కొండలు, పర్వత శ్రేణికి ఎత్తు ఆధారిత నిర్వచనాన్ని ఆమోదించింది. స్థానిక భూభాగం నుంచి 100 మీటర్ల ఎత్తు ఉన్న భౌగోళిక ఆకృతులను ఆరావళి కొండలుగా పరిగణించాలని నిర్ణయించింది. అలాగే 500 మీటర్ల పరిధిలో ఉన్న రెండు లేదా అంతకంటే ఎక్కువ కొండలను ఆరావళి శ్రేణిగా పరిగణించేలా నిర్వచనం ఇచ్చింది. ఆ నిర్వచనంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కొత్త ప్రమాణాల వల్ల ఆరావళి ప్రాంతంలో పెద్ద భాగం రక్షణ పరిధి నుంచి బయటపడే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు, ఇతర వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. దీంతో మైనింగ్ కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందన్న విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గత డిసెంబర్‌లో ఆ తీర్పును రద్దు చేసింది. పాత కమిటీ సిఫార్సులను అమలులో లేకుండా చేసింది. ఆరావళి పర్యావరణ వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయ ఆధారాలతో కొత్త నిర్వచనాన్ని సూచించేందుకు కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత డిసెంబర్ 2న ఆ కేసును సుప్రీంకోర్టు మరోసారి విచారించనుంది.

# ఆశ్రమ పాఠశాలల గిరిజన ఉపాధ్యాయుల మొర ఆలకించండి:

అసెంబ్లీలో ప్రస్తావించాలని 'టిఈఏటిఎస్' డిమాండ్..

ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న అప్‌గ్రేడేషన్ ఫైల్‌ను తక్షణమే ఆమోదించాలి..

స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో అప్‌గ్రేడ్ చేసి రెండేళ్లయినా,ఐటీడీఏ పరిధిలో ఊసేలేదు..

మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన ' టిఈఏటిఎస్' సంఘం ప్రతినిధులు.



**కారేపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యాబోధన అందిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులను(టిఈఏటిఎస్) తక్షణమే అప్‌గ్రేడ్ చేయాలని,ఈ అంశాన్ని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తి తమకు న్యాయం చేయాలని ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ (టిఈఏటిఎస్)శాసనసభ్యులను లను కోరింది.ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉందని,దానికి తక్షణమే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపి,వెనుకబడిన గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది.స్కూల్ ఎడ్యుకేషన్‌లో అమలు-ఐటీడీఏ పరిధిలో నిర్లక్ష్యం:డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో పని చేస్తున్న భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయులను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి ఇప్పటికే రెండేళ్లు గడుస్తున్నా..ఐటీడీఏ (ఐటీడీఏ)పరిధిలో విధి నిర్వహణలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులను మాత్రం ఇప్పటివరకు అప్‌గ్రేడ్ చేయకపోవడం తీవ్ర అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే విద్యార్హతలు కలిగి ఉండి,ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమ పట్ల వివక్ష చూపడం సరికాదని వాపోయారు.

**మోకాళ్లపై నిరసన..**

తమ సుదీర్ఘ కాలపు డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు,ఉపాధ్యాయులు మధ్యాహ్న విరామ సమయంలో మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో 'టిఈఏటిఎస్' రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గూగులోత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్యేలు అందరూ అసెంబ్లీ వేదికగా ప్రస్తావించాలని,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఫైల్ క్లియర్ అయ్యేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

సమగ్ర సవరణ (సర్) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్ సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్‌వోల అవగాహన లోపం, నిర్లక్ష్యం అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లెయిమ్?ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్ చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి తోడు ప్రజల్లోను అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ చేసింది. చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్‌కు హాజరవుతున్నారు.

### బీఎల్‌వోల నిర్లక్ష్యం

విచారణ తేదీ నాటికి వారం రోజుల ముందుగానే ఓటర్లకు నేరుగా నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా, బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు నోటీసులకు బదులిచ్చేందుకు ఏయే డాక్యుమెంట్స్ అవసరమో, ఓటర్లకు సరైన అవగాహన లేకపోవడమూ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. దీంతో విచారణకు కూడా హాజరుకావడం లేదని సమాచారం. ఇప్పటికి 47.79 లక్షల మందికి నోటీసులు జారీ అయ్యాయి. అయితే అందులో ఏకంగా 32 లక్షల మంది నుంచి సమాధానం రాలేదని తెలుస్తోంది. దీంతో వారికి మరోసారి నోటీసులు ఇస్తున్నారు. ఓటర్ల ఫైనల్ లిస్ట్‌లో పేరు ఉండాలంటే కచ్చితంగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## చర్చకు మేం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

అవమానం జరిగిందని, ఆ అంశంపై చర్చ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ముందుగా 22ఏ పై చర్చ జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. కమలం సభ్యుల తీరును ముఖ్యమంత్రి తప్పుపట్టారు. బీఆర్ఎస్ నేతల అపవాదును బీజేపీ నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్‌కు అవమానం జరిగిన ఈరోజు తెలంగాణకు చీకటి రోజు అని, ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగిన రోజు అని సీఎం ప్రకటించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై ఉసిగొల్పారని ఆరోపించారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదని, పథకం ప్రకారం జరిగిందేనని పేర్కొన్నారు.

స్పీకర్‌ను అవమానించడమంటే వైద్యం చేసే వైద్యుడినే గాయపరిచినట్టు ఉందని సీఎం అన్నారు. సభాపతికి జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ తర్వాత ఏ అంశంపైనైనా చర్చిద్దామని తెలిపారు.

"స్పీకర్‌కు జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలి. స్వాతంత్ర భారతంలో ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలి"

### అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలి

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు స్పందించారు. స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తమ పార్టీ ఖండిస్తోందని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలన్నారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు మంత్రి సీతక్క. స్పీకర్‌పై అత్యంత హేయమైన భాష వినియోగించారని, ఆ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యత వహించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

## రణరంగం..

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నడుమ సభ లోపలా, బయటా ఆరోపణలు, విమర్శలు, పరస్పర సవాళ్లకు తెరతీశాయి.

### టీషర్టు విప్పి లోనికి అనుమతించాలన్న హరీశ్‌రావు

సోమవారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కు వద్ద ఉన్న అమరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు నేతృత్వంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాలకు హాజరయ్యేందుకు నల్లని టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ అసెంబ్లీ మెయిన్ గేటు వద్దకు చేరుకున్నారు. 'హామీల అమల్లో కాంగ్రెస్ వైఫల్యం.. వెయ్యి రోజుల పాలన నిష్ఫలం' అంటూ టీషర్టులపై నినాదాలు ఉండటంతో పోలీసులు అభ్యంతరం తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో మెయిన్ గేటు వద్ద బైఠాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అసెంబ్లీలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇ


## రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ నూతన ఎస్ఈ రవి ప్రసాద్ ను సన్మానించిన

టి.ఆర్.వి.కె.ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ నూతన ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన రవి ప్రసాద్ ను టి.ఆర్.వి.కె.ఎస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారం మెహిదీపట్నంలోని నానల్ నగర్ చౌరస్తాలో విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో టి.ఆర్.వి.కె.ఎస్ రాజేంద్ర నగర్ సర్కిల్ నాయకులు,డివిజన్ నాయకులు రాజు సురేష్,రాములు,ఉదయ్ కుమార్,జనకిరామ్, రవికుమార్,అశోక్, వినోద్ కుమార్,లు ఎస్ఈ రవి ప్రసాద్,ను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## నేడు మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ లో సరఫరా అంతరాయం..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మైలార్ దేవుపల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి గ్రామ ఫీడర్‌లో 11కె.వి ఏబి కేబుల్ వేయడం కోసం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మొఘల్ కాలనీ,ఎండి పల్లి గ్రామం, ప్రగతికాలనీ,బృహదావన్ కాలనీ,టాటానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడికి నిరసన



**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ బెల్లంపల్లి పట్టణంలో బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు రాస్తారోకో నిర్వహించా రు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి బెల్లంపల్లి నుంచి మాదారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ.. .ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.దాడిని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

## ప్రజలకు,అధికారులకు వారధిగా 'అక్షరం ఆయుధం'..

ఎక్సైజ్ సీఐతో విలేకరుల చర్చలు...



**కారేపల్లి,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా సింగరేణి మండలానికి చెందిన 'అక్షరం ఆయుధం'వార్తా బృందం సభ్యులు ఎక్సైజ్ సీఐని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ప్రత్యేక భేటీలో మండలంలో ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై విలేకరులు సీఐతో సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ కార్యకలాపాలు,వాటిని అరికట్టేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు--అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా చర్చించారు.ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు వాస్తవాల ఆధారంగా ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరాన్ని సీఐ నొక్కిచెప్పారు.అనంతరం 'అక్షరం ఆయుధం' వార్తా బృందం సభ్యులు మాట్లాడుతూ...ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నియోజకవర్గ, మండల స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.ప్రజా ప్రయోజనమే పరమావధిగా 'అక్షరం ఆయుధం' పత్రిక/ఛానల్ తన సామాజిక బాధ్యతను నిరంతరం కొనసాగిస్తుందని బృంద సభ్యులు ధీమా వ్యక్తం చేశారు.

## లంగర్ హౌస్ డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ డివిజన్ కన్వీనర్ గా గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నియమితులైనారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..ఈసారి హైదరాబాద్ నగర పరిధిలో సుమారు 1.40 లక్షల గణేష్ మండపాలు ఏర్పాటు అవుతాయని వెల్లడించారు. ఈనెల14వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గణేష్ ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో మండపాల వద్ద భద్రత,పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ,నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. న్యాయస్థానాల ఉత్తర్వులను పూర్తిగా గౌరవిస్తూనే ఉత్సవాలను నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు.గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ ప్రభుత్వానికి కోరిందన్నారు.ఎప్పటిలాగే చెరువులు,వినాయక సాగర్లో నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.హైడ్రా అభివృద్ధి చేసిన అన్ని చెరువుల్లోనూ గణేష్ విగ్రహాల నిమజ్జనం చేస్తామని,చెరువుల్లో నిమజ్జనం చేయడం తమ సంప్రదాయమని పేర్కొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి

250కిపైగా దరఖాస్తులతో కలెక్టరేట్‌కు బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు

ఆరు గ్యారెంటీలు..420 హామీలు ఏమయ్యాయి?:ఎస్.రాజేందర్‌రెడ్డి



**నారాయణపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తీవ్రస్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పిలుపుతో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్నారు.యాదగిరి రోడ్డులోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కలెక్టరేట్‌కు చేరుకుని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజల సమస్యలు,ప్రభుత్వ హామీల అమలుకు సంబంధించిన అంశాలపై వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినప్పటికీ నేటికీ అనేక హామీలు కార్యరూపం దాల్చలేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు.ప్రజల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు సేకరించిన 250కిపైగా దరఖాస్తులను కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రజల సమస్యలను ఇకనైనా అధికారులు పట్టించుకోవాలని,ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని,అవసరమైన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వృద్ధులకు రూ.4వేల పింఛన్,దివ్యాంగులకు రూ.6వేల ఆర్థిక భృతి,మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని బీఆర్ఎస్ ప్రశ్నించింది.అలాగే కేసీఆర్ కిట్ పథకం,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం,విద్యార్థులకు స్కూటీల పంపిణీ వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది.ప్రభుత్వ హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై అసెంబ్లీ పరిసరాల్లో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపైనా రాజేందర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.నల్ల చొక్కాలు,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడంతో పాటు,తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై దాడికి ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి,హరీష్‌రావులతో పాటు మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డిల పట్ల కూడా అనుచితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ దీనిని ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు.ప్రజల గొంతుకను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని,ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన విమర్శించారు.ఐదేళ్ల పాలనలో ఇప్పటికే సుమారు వెయ్యి రోజులు గడిచాయని,మిగిలిన కాలం ప్రభుత్వానికి ప్రజల ప్రశ్నలు,హామీల అమలుపై నిలదీతలు తప్పవని హెచ్చరించారు.రాబోయే ప్రతి రోజూ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా దామరగిద్ద మండల కేంద్రంలోనూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని ప్రజా సమస్యలు,స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ హామీల అమలుతో పాటు స్థానిక ప్రజల సమస్యలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల తీరును ఖండించిన బీఆర్ఎస్..



ప్రజాప్రతినిధి పట్ల పోలీసుల వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు..

అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలి..





**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** శాసనసభ ప్రాంగణంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర దిగ్భ్రాంతికరంగా ఉందని అత్తాపూర్,రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త కోలన్ సుభాష్‌రెడ్డితో పాటు డివిజన్ అధ్యక్షుడు పి.ధర్మారెడ్డి,మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్,నరేందర్,లు తదితరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోలన్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ... సీనియర్ మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం అత్యంత దారుణమని ఆరోపించారు.మహిళా సంక్షేమం గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ప్రజాప్రతినిధికి ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ స్థాయికి దిగజారాయో ఈ ఘటన నిదర్శనమని విమర్శించారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకులపై దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు.ప్రజలంతా ప్రభుత్వ తీరును గమనిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని తీవ్రస్థాయిలో విమర్శించారు.సబితా ఇంద్రారెడ్డిపై జరిగిన ఘటనను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని కూడా నాయకులు తీవ్రంగా ఖండించారు.అధికార మదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని మండిపడ్డారు.అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు ఉందని,ప్రజల సమస్యలపై ప్రశ్నించే నాయకులపై అణచివేత చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రభుత్వం,పోలీసులు తమ వైఖరిని మార్చుకుని ప్రతిపక్ష నాయకులు,కార్యకర్తల హక్కులను గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,సదాల వెంకట్ రెడ్డి,సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మమ్మద్ జరుద్దీన్,శాస్త్రీపురం అధ్యక్షుడు ముక్రంఖాన్ పోయిల జీవన్‌దాస్,ఎడ్లకాడి సూర్యం,రమేష్ ముదిరాజ్,సరికొండ దుర్గేష్, సింహాద్రి,సునీల్ ,మల్లేష్,నేత వెంకట్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి,నయీమ్ భాయ్,శివ ముదిరాజ్,రామస్వామి,రిషి,మోహన్,సుగుణ తదితర బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ..

పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్



**చిలకలగూడ,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ఆరోగ్యమే మహాభాగ్యం ఉచిత వైద్య శిబిరాన్ని పద్మశాలి సంఘ నేతలందరూ సద్వినియోగం చేసుకోవాలని సంఘ అధ్యక్షులు మంద జగన్ తెలిపారు.ఆదివారం చిలకలగూడ పార్క్ లో సికింద్రాబాద్ పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్ మర్రిపల్లి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ చింతకింది మల్లేష్,ఆర్గనైజింగ్ డిండిగాల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాల,వేద పాఠశాలకు స్థలం కేటాయించాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** గోశాల,వేద పాఠశాల,యజ్ఞశాల,వేద గాయత్రీ మాత ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ బెల్లంపల్లి బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు వి.ఎల్.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ...బెల్లంపల్లి మండలంలో 300కు పైగా బ్రాహ్మణ కుటుంబాలు నివసిస్తున్నాయని,సామాజిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి స్థలం కేటాయించాలని కోరారు. గోశాల,వేద పాఠశాల,యజ్ఞశాలతో పాటు వేద గాయత్రీ మాత ఆలయం నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు.ఈ విషయమై గతంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు కూడా వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో సమితి ప్రత్యేక సలహాదారు కొమ్మెర లక్ష్మణ్,సభ్యులు జగన్మోహన్, మనోజ్ పాండే,చిమిరాల శ్రీనివాస్,దత్తాత్రేయరావు, సత్యనారాయణ,మహేష్ శర్మ,భజరంగ్ కొలరియాలు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ ఆశయం..

గుర్రం రణధీర్ రెడ్డి



**శంషాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** పేదవాడి సొంత ఇంటి కల నిజం చేయాలనె ఇందిరమ్మ ఆశయాశీ నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిన్న గోల్కొండ సింగిల్ విండో మాజీ చైర్మన్ గుర్రం రణధీర్ రెడ్డి పేర్కొన్నారు.పెద్ద తూప్రా తండా గ్రామానికి చెందిన వడ్తే శైలజ రామునాయక్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి రణధీర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్,తో కలిసి హాజరయ్యారు. గృహప్రవేశం చేస్తున్న దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు.రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఐదు లక్షలకు మరికొంత మొత్తాన్ని జతచేసి ఇంటిని అందంగా బొమ్మరిల్లు మాదిరిగా నిర్మించుకున్న శైలజ రామునాయక్ లను వారు అభినందించారు.దేశంలో సొంత ఇల్లు లేని వారు ఉండకూడదని ప్రతి ఒక్కరికి పక్కా నివాస గృహం ఉండాలనేది ఇందిరమ్మ ఆశయమని రణధీర్ రెడ్డి తెలిపారు.ఇందిరమ్మ ఆశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి ఏది.

**6గ్యారెంటీలు,13డిక్లరేషన్లు,420 హామీలను వెంటనే అమలు చేయాలి..**

**మాజీ జడ్పీటిసి సభ్యులు కట్టా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్..**



**కల్లూరు,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సండ్ర వెంకటవీరయ్య పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాలు అందజేయడం జరిగింది.అనంతరం కల్లూరు మాజీ జడ్పీటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం పూర్తి స్థాయిలో ఉందని కట్టా పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు 13 డిక్లరేషన్లు,420 హామీలలో ఒకటో,రెండో మాత్రమే అమలు చేశారని,మిగిలిన హామీల పరిస్థితి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రతి ఇంటికీ ప్లకార్డుల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేసే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టేమని కట్టా మీడియాతో అన్నారు.ముఖ్యంగా రైతులకు సంబంధించిన రైతు భరోసా,ధాన్యం కొనుగోళ్లు,ప్రతి ధాన్యం గింజకు గిట్టుబాటు ధర వంటి హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె కోరారు.అదేవిధంగా అర్హులైన వారికి పెన్షన్లు, మహిళలకు తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు వంటి పలు హామీలను ప్రభుత్వం నెరవేర్చాల్సి ఉందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని విమర్శించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.రైతులకు అవసరమైన సమయంలో యూరియా సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల ముందే చర్చకు సిద్ధంగా ఉండాలని,ఏం సాధించారో ఏ హామీలు అమలు చేశారో ఏవి పెండింగ్‌లో ఉన్నాయో స్పష్టంగా ప్రజలకు వెల్లడించాలని కట్టా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ,కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్,రమేష్,ఇంతియాజ్,మేకల కృష్ణ,కొరకు ఉప్పు ప్రసాద్,కాటమనేని వెంకటేశ్వరరావు,సొసైటీ చైర్మన్లు నర్వనేని పెద్ద అంజయ్య,బోబోలు లక్ష్మణరావు,ఎస్కే కమ్లి,కృష్ణ,కళ్యాణ్ కిషోర్,పుసులూరి శ్రీనివాసరావు,దేవ భక్తుని వీరరాఘవచౌదరి,బలిజిశెట్టి గోపాల్,సిహెచ్ కిరణ్, అంజి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ భరత్ నగర్ శ్రీభవాని శంకర దేవాలయంలో శిఖర ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొన్న

**పరమేశ్వర్ రెడ్డి దంపతులు**





**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)**భరత్ నగర్,ఉప్పల్ లోని శ్రీభవాని శంకరదేవాలయంలో ధ్వజస్తంభం,నవగ్రహాలు, ఆంజనేయ స్వామి ,బ్రహ్మంభిక నందీశ్వర శిఖర ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ శరజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భగవంతుడి ఆశీస్సులు కృపా కటాక్షాలు,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు రజితపరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,లను శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ శర్మ,(కన్నయ్య పంతులు) దేవాలయ కమిటీ సభ్యులు భరత్ నగర్ కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి..





**ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు**

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఉప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి1,000రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన 420హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనలతో ఉప్పల్,చిల్కానగర్, రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కుటుంబ సభ్యులు సోమవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆనంద్‌కు ప్రజావాణిలో నిరసన పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,పిల్లి నాగరాజ్,జితేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ420 హామీలు,ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.గత ప్రభుత్వంలో వివిధ వర్గాలకు అందిన సంక్షేమ ప్రయోజనాలు ప్రస్తుతం నిలిచిపోయాయని ఆరోపించారు. రైతు బీమా,రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమైందని,విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదని వారు అన్నారు.మహిళలకు నిరుద్యోగ భృతి రూ.2,500,రూ.500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం,పెన్షన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,22ఏ జాబితా పేరుతో ప్రజలు కష్టపడి సంపాదించి నిర్మించుకున్న ఇళ్లు,స్థలాల విషయంలో ఆందోళన నెలకొందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.100రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి1,000 రోజులు పూర్తయినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా ఉప్పల్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు.అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్,చిల్కానగర్, రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వలియోద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన జాన్సన్ నాయక్



**జన్నారం,సెప్టెంబర్07(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా,జన్నారం గ్రామానికి చెందిన మొహమ్మద్ వలీయుద్దీన్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కష్ట సమయంలో కుటుంబానికి తాను అండగా ఉంటానని,అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.వలీయుద్దీన్ మృతి పట్ల భూక్యాజాన్సన్ నాయక్ తీవ్ర సంతాపం, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమానికి జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం..

**55ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నిక**



**రామంతాపూర్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** గాంధీనగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం సాధించారు.ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థి గుడిస సుమన్‌పై 55ఓట్ల మెజారిటీతో విజయం సాధించి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఎన్నికల్లో మొత్తం 319ఓట్లు పోలవగా,అందులో 6ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి.లఘుసాని శ్రీనివాస్ గౌడ్‌కు184 ఓట్లు,గుడిస సుమన్‌కు 129ఓట్లు లభించాయి. దీంతో శ్రీనివాస్ గౌడ్ 55ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లఘుసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించిన గాంధీనగర్ కాలనీ వాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాలనీ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,అందరినీ కలుపుకొని గాంధీనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.కాలనీ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని,ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.గాంధీనగర్ అభివృద్ధే లక్ష్యంగా,కాలనీ కుటుంబ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీ తో పాటు కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..




**నిజాంపేట,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించినట్లవుతుందన్నారు. ఉపాధ్యాయులే దేశ నిర్మాతలని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు ఉపాధ్యాయుల అవసరం ఎంతో ఉందని,ప్రతి సంవత్సరం ఉత్తమంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జ్ఞానమాల,రామ్మోహన్ శర్మ,రవీందర్,వెంకటస్వామి, సాగరిక, అరుణ ,ప్రణవి,సతీష్ కుమార్,వేణుగోపాల్, సంజీవ్,రమేష్ ,రాజయ్య, స్వామి,తదితరులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వివిధ పాఠశా లల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం చలో అసెంబ్లీ..

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్..




**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం నాయకులు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలివెళ్తున్న క్రమంలో నిజాంపేట పోలీసులు వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీజేవైఎం మండల ఇన్‌చార్జి ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్‌గా నిజాంపేట మండల వాసి బండారి ప్రశాంత్..



**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఈనెల5,6 తేదీల్లో ఖమ్మం జిల్లాలో నిర్వహించారు.ఈ సమావేశాల్లో నిజాంపేట మండలానికి చెందిన బండారి ప్రశాంత్,ను ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్‌గా రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ నియమించారు.ఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో మెదక్ జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ,జాతీయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు.విద్యార్థుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు.

## బీజేపీ 'చలో అసెంబ్లీ'కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకం..

రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హౌస్ అరెస్ట్..



**రామంతపూర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా వారి విద్యాభవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావును సోమవారం ఉదయం నుంచి పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలను నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ భయానికి,అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ నేతల అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు..








కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాస్తారోకో...

**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు,కేటీఆర్,ఎమ్మెల్సీ సునీత లక్ష్మారెడ్డిల అరెస్టును నిరసిస్తూ నిజాంపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ ఘటనా స్థలానికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న హరీశ్‌రావు,కేటీఆర్,సునీత లక్ష్మారెడ్డిల పట్ల కాంగ్రెస్ నాయకులు గూండాల్లా వ్యవహరించడం తగదన్నారు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు.ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాగరాజు,బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,యూత్ అధ్యక్షులు మావురం రాజు,రాజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,గౌస్,నాయకులు రెడ్డిశెట్టి రవీందర్,రాములుగౌడ్,నగేష్,లక్ష్మణ్,పున్న వెంకటస్వామి,మహేష్,రాజునాయక్,నరేందర్ నాయక్,శివకుమార్, తిరుమల్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం 420హామీలు, 13డిక్లరేషన్లు,6 గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని,వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటించి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో రాజిరెడ్డి, కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ ప్రజలకు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు.కళ్యాణలక్ష్మి పథకానికి అదనపు సాయం,రూ .4వేల పింఛన్,మహిళా విద్యార్థులకు స్కూటీలు,అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు




సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు,బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,యూత్ అధ్యక్షులు మావురం రాజు,రాజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,గౌస్,నాయకులువెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,రెడ్డిశెట్టి రవీందర్,రాములుగౌడ్,నగేష్, లక్ష్మణ్,పున్న వెంకటస్వామి, మహేష్, రాజునాయక్, నరేందర్ నాయక్,శివకుమార్,తిరుమల్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 420హామీల అమలుపై డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం..






కేటీఆర్ అరెస్టుకు నిరసనగా ఉప్పల్ రింగ్‌రోడ్డులో బీఆర్ఎస్ నేతల ధర్నా..

టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి,తెలంగాణ ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజల గొంతుకై,ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరిన సమయంలో కేటీఆర్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచివేసేందుకు పోలీసు బలగాలను ఉపయోగించడం సరికాదన్నారు.ప్రజల తరఫున మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అణచివేయలేరని భాస్కర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కేటీఆర్ అరెస్టుకు నిరసనగా,కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ఉప్పల్ రింగ్‌రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# ఫీజు బకాయిల కోసం బీజేపీ అసెంబ్లీ ముట్టడి..

**విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న బీజేపీ నాయకుల అరెస్ట్..**

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలను గన్‌పార్క్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు.అనంతరం వారిని కంచన్‌బాగ్, శాలిబండ,ఆసిఫ్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్లకు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ల వీరేందర్ గౌడ్,ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,మచ్చ లక్ష్మణ్ గౌడ్,తాళ్ల ఆనంద్ గౌడ్,ఆలే నరేందర్,చోటే మియా,ముత్యాల కృష్ణారెడ్డి,జ్రరిపోతుల బాలకిషన్, బీజేవైఎం నాయకుడు రాగం అర్జున్,కమలాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ...విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్



బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం,వారి భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఫీజు బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## హుండీ దొంగతనానికి యత్నించిన ఇద్దరి అరెస్ట్..




**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** సింగరేణి ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలోని మైసమ్మ ఆలయంలో హుండీ దొంగతనానికి యత్నించిన ఇద్దరిని బెల్లంపల్లి ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం..ఆదివారం ఉదయం 9.30గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఆలయ తాళాలు పగలగొట్టి హుండీని ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా,ఆస్పత్రి భద్రతా సిబ్బంది గమనించి వారిని పట్టుకున్నారు.హుండీలో సుమారు రూ. 2వేల నగదు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులు మడక చిరంజీవి అలియాస్ నరసయ్య(42),కుంటాల భీమయ్య (51),లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.నిందితులపై గతంలోనూ పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## అనారోగ్యంతో కోలుకున్న పండ్ల వ్యాపారిని పరామర్శించిన ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)





**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ రామాలయం ప్రాంతానికి చెందిన స్థానిక పండ్ల వ్యాపారి ఇటీవల గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో టీఎక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి నారాయణలోని తన నివాసానికి చేరుకున్నారు. హనుమాన్ టెంపుల్ సమీపంలోని సోమవారం మార్కెట్ వద్ద పండ్ల బండిపై పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న ఆయన అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్) నారాయణకు వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఇర్షాద్ ఖాన్ ధైర్యం చెప్పి,త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను కూడా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం,ఆపద సమయంలో ధైర్యం చెప్పడం మానవత్వానికి నిదర్శనమని ఇర్షాద్ ఖాన్ అన్నారు.అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా రోజువారీ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు.తనకు,తన కుటుంబానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత కష్టసుఖాల్లోనూ అందుబాటులో ఉంటూ,ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే తన లక్ష్యమని ఇర్షాద్ ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఇర్షాద్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పినందుకు ఆయనను అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320-సి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కార..

**కాప్రా,సెప్టెంబర్07(సూర్యరేఖ)**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-సి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరిలోని ఎస్.డి.కన్వెన్షన్లో డిస్ట్రిక్ట్ సెక్రటరీ (టిచర్ హనారింగ్)టిఈ చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీచర్స్ హానరింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ 320సి డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్ళెం కృష్ణారెడ్డి,లయన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ ఎం.సురేష్,సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.శేఖర్ రెడ్డి,పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు సి.వెంకట్ నారాయణరెడ్డి,పి.సూర్యనారాయణ,లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ. ..ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నారని,వారి సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజదాని ఆధ్వర్యంలో జాలిమిది నిర్మిత నైనాను ప్రత్యేకంగా సత్కరించి అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిసిఎస్ కళ్లెం మోహన్ రెడ్డి,డిసిటి ఎం.శ్రీనివాస్ రావు,డిసిసి గుడిగంటలు రాములు, ఆర్ సి లయన్ నందికొండ శ్రీనివాస్ రెడ్డి,జెడ్ సి లయన్ డాక్టర్ జెనిగె అశోక్ కుమార్ యాదవ్, అధ్యక్షులు పబ్భోజు శ్రీనివాస్,తోటకూర యదగిరి యాదవ్, కోశాధికారి టి.రాజలింగం.కుటుంబసభ్యులు నవనీత,సత్యనారాయణ,శ్రావణ్ అలివేలు,తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ ముట్టడిని అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు..

**ఇంటికి వచ్చి అదుపులోకి తీసుకున్న పోలీసులు..**

**ప్రజాస్వామ్య ఉద్యమాలను అరెస్టులతో అడ్డుకోలేరని వై.శ్రీధర్ ఆగ్రహం..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07 ( సూర్యరేఖ)** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు రాజేంద్రనగర్ పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని బీజేపీ నాయకుడు, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ఆరోపించారు.సోమవారం ఉదయం సుమారు 7గంటల సమయంలో పోలీసులు తన ఇంటికి వచ్చి ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపడుతున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునే విధంగా ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడటం సరికాదని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అరెస్టులు,నిర్బంధాలతో నిలువరించలేరని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య ఉద్యమాలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల్లో మరింత వ్యతిరేకతను మూటగట్టుకుంటుందని విమర్శించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీసులు తనను అదుపులో ఉంచారని వై.శ్రీధర్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాడుతున్న నాయకులు,కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ భయాన్ని బయటపెడుతోందని అన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపడుతున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి ప్రయత్నిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వై.శ్రీధర్ హెచ్చరించారు .అరెస్టులు,నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని,ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్,లు ఉన్నారు.

## స్వచ్ఛ వాయు దినోత్సవంలో పాల్గొన్న సందీప్ భూషణ్



**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన “స్వచ్ఛ వాయు దివస్”కార్యక్రమంలో ఎస్‌బీహెచ్ కాలనీ జనరల్ సెక్రటరీ తుమ్మల సందీప్ భూషణ్,కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ గఫూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సందీప్ భూషణ్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టేందుకు పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇటీవల నేపాల్‌లో సంభవించిన ప్రకృతి విపత్తును ప్రస్తావిస్తూ,ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.పర్యావరణానికి హాని కలిగించే చర్యలను తగ్గించి,స్వచ్ఛమైన గాలి,పచ్చని వాతావరణం కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన భూమిని అందించాలంటే ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సందీప్ భూషణ్ సూచించారు.

## తానిమడుగులో ప్రభుత్వ పథకాలపై అవగాహన..



**జన్నారం,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా దండపల్లి మండలం తానిమడుగు గ్రామంలో సోమవారం జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో సంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆటపాటల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని,మధ్యవర్తులు,దళారలు లేకుండా ప్రజాపాలన ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్న తీరును కళాకారులు వివరించారు.అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి కళాకారులు ముల్కల్ల మురళి, లావుడ్యా రమేష్,మామిండ్ల లచ్చన్న,వెల్తురు పోచం,గుడిసెల కృష్ణ,మిట్టపల్లి సంధ్య,చేగొండ నిరోష,తస్లీమాతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను భీమిని మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో ఆరుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐ. విజయ (భీమిని),ఎం.లావణ్య (వెంకటాపూర్),డి. సుదర్శన్(మల్లిడి ఎస్సీకాలనీ), ఎస్.మల్లేష్(భీమిని), శైలజ (భీమిని),ఏ.మౌనిక (వీగాం)లను ఎంపిక చేసి సత్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటస్వామి మాట్లాడుతూ.. .విద్యారంగానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను కొనియాడారు.అనంతరం ఉపాధ్యాయులు కలిసి మండల విద్యాధికారి వెంకటస్వామిని శాలువాతో సన్మానించారు.



## మధుబన్ కాలనీ అభివృద్ధి పనులకు రూ.7లక్షలు మంజూరు..

డ్రైనేజీ,రోడ్ల సమస్యలను పరిష్కరిస్తాం..

టి.ప్రేమ్‌గౌడ్

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆదేశాల మేరకు మధుబన్ కాలనీ,శ్రీరామ్‌నగర్ కాలనీల మధ్య ఉన్న రోడ్డుకు ఇరువైపులా అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.7లక్షల నిధులు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బస్తీ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ,రోడ్ల సమస్యలను ప్రజలు నాయకుల దృష్టికి తీసుకురాగా,వాటిని పరిశీలించిన నాయకులు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.రహదారుల సమస్యలను కూడా పరిష్కరించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా టి.ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. .ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధి,ప్రజల మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎన్.ధనుంజయ,అర్జున్‌గౌడ్,నాని ,శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్,ప్రశాంత్‌గౌడ్,చిన్న తదితర కాంగ్రెస్ నాయకులు,బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ భారీ ధర్నా

బకాయిలు చెల్లించాలని,హామీలు అమలు చేయాలని డిమాండ్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను నిరసిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ హఫీజ్‌పేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం,బాకీ కార్డుల పంపిణీ నిర్వహించారు.భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో అలావుద్దీన్ పటేల్,సంతోష్,మమత నాయకత్వంలో కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ,ప్రజలకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవియాదవ్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను నాయకులు ఎత్తిచూపారు.సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు,బకాయిలు వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ప్రజలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని,ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నినాదాలు చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.



## పేదల సొంతింటి కలకు అడుగు..



**మందమర్రి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మండలంలోని చిర్రకుంట గ్రామంలో పేద కుటుంబాల సొంతింటి కల సాకారం దిశగా అడుగు పడింది. ఇటీవల మంజూరైన రెండు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం ముగ్గులు పోశారు.దుర్గం లత,మారిశెట్టి రోజా,లకు మంజూరైన ఇళ్ల వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్,సర్పంచ్ శ్రీలత తిరుపతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచనల మేరకు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.సొంతింటి కల నెరవేరుతుండటంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓదెల సంపత్‌రావు,రావు దుర్గం సుధాకర్,గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలు దళిత ద్రోహానికి పరాకాష్ట..

ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఫైర్

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌తో పాటు ఆయన తల్లిని కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనమని ఆయన విమర్శించారు.అందరితో సౌమ్యంగా, గౌరవంగా వ్యవహరించే



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగతంగా దూషించడం దళితుల పట్ల ఉన్న కుల అహంకారాన్ని ప్రతిబింబిస్తోందని పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. దళితుల పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి మొదటి నుంచీ చిన్నచూపు ఉందని అన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని,దళితుడిని ఉప ముఖ్యమంత్రిగా చేసి అవమానించి పదవి నుంచి తొలగించారని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం దళితుడైన గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నత స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.కారంచేడు ఘటన వంటి చారిత్రక ఘటనల నేపథ్యంలో దళితులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధుపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌ను దూషించిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పకపోవడం వారి అహంకారానికి నిదర్శనమని పరమేశ్వర్ రెడ్డి విమర్శించారు.దళితుల పట్ల వివక్ష చూపుతున్న బీఆర్ఎస్ పార్టీని దళిత సమాజం ఇప్పటికే దూరం పెట్టిందని ఆయన పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి..

కలెక్టరేట్ ఎదుట బీసీ,ఎస్సీ,ఎస్టీ--జేఏసీ భారీ ధర్నా



**మంచిర్యాల, సెప్టెంబర్07, (సూర్యరేఖ)** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 14వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ--జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ...ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక చదువులు,ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు,ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయకుండా కాలేజీలను ఆదేశిస్తూ ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ జిల్లా అధ్యక్షుడు మంచర్ల సదానందం,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎదునూరి రమేష్,మందమర్రి మండల అధ్యక్షుడు మేడి రాజు,నాయకులు జంగపల్లి రామస్వామి,నందిపాటి రాజు,రేగుంట రాకేష్, తాళ్లపల్లి చంద్రశేఖర్, సాయిరే బాపురావు,మోర ప్రభాకర్,చందు తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ మేజర్ గ్రామపంచాయతీలో 'సర్' నోటీస్ హియరింగ్ సర్వే వెరిఫికేషన్..



**జన్నారం,సెప్టెంబర్07(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 'సర్వే' ప్రక్రియ కొనసాగుతుంది. సర్పంచ్ జక్కు సుష్మభూమేష్,ఈవో రాహుల్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వెరిఫికేషన్ కు హాజరయ్యే ప్రజలు తమ అవసరమైన డాక్యుమెంట్లను సక్రమంగా తప్పులు లేకుండా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.సరైన పత్రాలు ఇవ్వకపోతే వెరిఫికేషన్ లో సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని,ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బక్కయ్య, పంచాయతీ సెక్రెటరీ ఈవో రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్,తో పాటు ఉపసర్పంచ్ అప్పల జలపతి,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సీడీపీఓకు అంగన్వాడీల వినతి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** సెప్టెంబర్ 9న సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సీడీపీఓ స్వరూపకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగులకు పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని కోరారు.

## విద్యార్థుల ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకూడదు..

జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర



**ఖమ్మం,సెప్టెంబర్07(సూర్యరేఖ)** పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలగకూడదని జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి అండగా నిలుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం ఖమ్మంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3,15,000/-ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్,జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మేకల వీరాస్వామి,శీలం నాగేశ్వరావు(సురక్ష హాస్పిటల్ మేనేజర్),ల చేతులమీదుగా చెక్కును విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్యే ప్రధాన మార్గమని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో ఎంబీబీఎస్ మరియు ఐఐటీ ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు.విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని పరిశీలించినారు.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు** : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో కి అందజేశారు.1976 నుండి 50 ఏళ్లుగా రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి లంబాడీలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఇందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# చలో అసెంబ్లీకి బీజేపీ పిలుపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్.





**నిరసనలో కిస్మత్‌పూర్ 122వ డివిజన్ బీజేపీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి నీరుడు పవన్ సాయి అరెస్ట్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** తెలంగాణలో విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు,వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని,ప్రభుత్వం బకాయిలను విడుదల చేయడంలో జాప్యం చేయడం వల్ల వారి చదువులు,భవిష్యత్ అవకాశాలపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కిస్మత్‌పూర్ బీజేపీ122వ డివిజన్ బీజేపీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి నీరుడు పవన్ సాయి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపడుతున్న సమయంలో పోలీసులు నీరుడు పవన్ సాయిని అరెస్ట్ చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన చేపడుతున్న నాయకులు ,కార్యకర్తలను అరెస్ట్ చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని బీజేపీ నాయకులు అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిరసనలను అణచివేయడం కాకుండా వారి ఆవేదనను అర్థం చేసుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు, విద్యాసంస్థలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఫీజుల కోసం విద్యార్థులు,తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా పెండింగ్‌లో ఉన్న ప్రతి రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిద్దులగుట్ట జాతరలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం..**

**వైభవంగా 71వ బ్రహ్మోత్సవాలు..**



**శంషాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** శంషాబాద్‌లోని ప్రసిద్ధ సిద్దులగుట్ట శ్రీవెండికొండ సిద్ధేశ్వర స్వామివారి 71వబ్రహ్మోత్సవాలు, సిద్దులగుట్ట జాతర అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.పవిత్ర శ్రావణ మాస ఆఖరి సోమవారం సందర్భంగా నిర్వహించిన జాతర వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దులగుట్ట దేవస్థానానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...పవిత్ర శ్రావణ మాస ఆఖరి సోమవారం సందర్భంగా వెండికొండ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని సిద్ధేశ్వర స్వామివారిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు.సిద్దులగుట్ట జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు సిద్దులగుట్టకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతరలో భాగంగా మహామంగళ హారతి,మహా రుద్రాభిషేకం,అన్నప్రసాద వితరణ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలు, శివనామస్మరణతో సిద్దులగుట్ట పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.మహా రుద్రాభిషేకం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో శివభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.సిద్దులగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలు,అభిషేకాలతో జాతర వైభవంగా కొనసాగింది.

## లంగర్ హౌస్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను,నెరవేర్చని హామీలను ఎండగడుతూ లంగర్ హౌస్ డివిజన్ సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో  గోల్కొండ మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవం సింగ్ పాల్గొని వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలని,ప్రజలకు బాకీ పడ్డ నిధులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణదాస్,కార్తిక్,రవికాంత్,పల్లవి, మనోహర్ ,ప్రతిమ తదితరులు పాల్గొనారు.

## జంద్ర సంఘం ఆధ్వర్యంలో 56వ కార్తీక మాస మహోత్సవాల భారీ ఊరేగింపు,పూజలు..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** కార్తీక మాసంలో వచ్చే చివరి సోమవారం శివారాధనకు,హరిహర పూజలకు అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తూ గ్రేటర్ జంద్ర సంఘం ఆధ్వర్యంలో కార్తీక చివరి సోమవారం పురస్కరించుకొని కార్వాన్ లోని ముఖ్యవీధుల గుండా దేవుడి ఉత్సవ విగ్రహాలు,కలశాలతో భజన కీర్తనలు,కోలాటాలు ,మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగింపు,ప్రత్యేక పూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవం సింగ్,అతిథులుగా అనూప్ కుమార్,దేవరకొండ వెంకటేష్,రామస్వామి,లు పాల్గొని పూజలు నిర్వహించి,జాన్ద్ర కులస్తులకు  కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ప్రతినిధులు ఠాకూర్ జీవం సింగ్ మర్యాద పూర్వకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్,చిన్న నరేంద్రదేవ్, దోర్నాల ప్రసాద్,దాసరి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు..

## వన మహోత్సవ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వద్దు..

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి**




**కామారెడ్డి,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమం కింద శాఖల వారీగా నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన మొక్కల నాటకం,శాఖల వారీగా సాధించిన పురోగతి,ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,మొక్కల నాటకంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో పచ్చదనం పెంపు,పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా,నాటిన మొక్కలను సంరక్షించి వాటిని పెంచే బాధ్యతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కూడా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి సమీక్షించారు.మండలాల వారీగా నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని,లబ్ధిదారుల వారీగా ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి,సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని తెలిపారు.

## కుల్సుంపురా పోలీస్ స్టేషన్ లో అసెంబ్లీ ముట్టడిలో నేతలు కట్ల అశోక్,వెంకటేష్ యాదవ్ అరెస్ట్..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** తెలంగాణలో పేద విద్యార్థులకు అందాల్సిన రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన శాంతియుత ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బిజెపి యువమోర్చ కార్యకర్తలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి పోలీసుల అరెస్టులతో ఉద్రిక్తంగా మారింది.ఈ సందర్భంగా పలువురు నాయకులను,కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని,కుల్సుంపురా పోలీస్ స్టేషన్ కు తరలించారు.పోలీసుల అదుపులో భారతీయ జనతా పార్టీ అనుబంద ఓబీసీ మోర్చ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల అశోక్,ఓబీసీ గోల్కొండ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడుగా వెంకటేష్ యాదవ్,లక్ష్మికాంత్ యాదవ్,రమేష్ చోక్లే,ముకేశ్ సాగర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొనారు.

## కార్వాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దుర్గరాజ్ ఆద్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి1000 రోజులు పూర్తయిన నెరవేర్చని హామీలను ,వైఫల్యాలను,ఎత్తిచూపుతూ కార్వాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా రాజు ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు గోల్కొండ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవం సింగ్ పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే బాకీ కార్డులు అని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నెరవేర్చని హామీలను, వైఫల్యాలను, చెల్లించాల్సిన బాకీలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే కార్యక్రమం ఉద్దేశమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్,డివిజన్ అధ్యక్షులు రఘు,వైస్ ప్రెసిడెంట్ జగ్జీవన్,నామలి రాజు,సాయి కిరణ్,మంజుల తదితరులు పాల్గొనారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి..

**మండపాల నిర్వాహకులతో సమన్వయంతో పటిష్ట భద్రతా చర్యలు..**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ముందస్తు చర్యలు..**



**మెదక్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** వినాయక చవితి,గణేష్ నవరాత్రి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు,ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ప్రతి గణేష్ మండపం వద్ద భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని,సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలని సూచించారు.మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నిమజ్జనం,ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీజేలు,అధిక శబ్దం,రెచ్చగొట్టే నినాదాలు,మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలు,ఉత్సవ కమిటీలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్,నరేందర్ గౌడ్,సీఐలు మహేష్ ,కృష్ణమూర్తి,రాజశేఖర్ రెడ్డి, జార్జ్,ఆర్ఐలు శైలేందర్,రామకృష్ణ,ఎస్ఐలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి రాజేంద్రనగర్ బీజేపీ శ్రేణుల తరలింపు..



**పోలీసుల అడ్డంకులను దాటుకుని అసెంబ్లీ గేటు వరకు చేరిక నాయకుల అరెస్ట్..**

**ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు..**

**రూ. 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉదయం11గంటలకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులు,గృహ నిర్బంధాలు చేపట్టి శతవిధాలుగా ప్రయత్నించినప్పటికీ బీజేపీ నాయకులు వెనక్కి తగ్గకుండా అసెంబ్లీ వైపు తరలివెళ్లారు.పోలీసుల ఆంక్షలు,అడ్డంకులను అధిగమించి రాజేంద్రనగర్ డివిజన్ నాయకులు చివరకు అసెంబ్లీ ప్రధాన గేటు వరకు చేరుకున్నారు.అక్కడ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.తెలంగాణలో విద్యార్థులకు సంబంధించిన రూ. 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.బకాయిలు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని సుమారు 40లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని



ఆరోపించారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని,బకాయిల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు,కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.విద్యార్థుల హక్కుల సాధన కోసం ధర్నాచౌక్‌లో విద్యార్థి మహాధర్నాకు పిలుపునిస్తే ప్రభుత్వం భయంతో అనుమతి నిరాకరించిందని బీజేపీ నాయకులు విమర్శించారు.విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.విద్యార్థుల హక్కుల కోసం మరింత పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి ప్రజలు,విద్యార్థులు తగిన సమాధానం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్‌ముదిరాజ్,మాజీ అధ్యక్షుడు బాబురావు,ఓబీసీ జిల్లా కార్యదర్శి హరికిషన్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు బండారి బాలకృష్ణ,యువమోర్చా నాయకుడు రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి..

**అసెంబ్లీ ముట్టడించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**ఫీజుల బకాయిలపై బీజేపీ పోరుబాట**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ. 1,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాయకులు ఆరోపించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని,నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థుల చదువులు కొనసాగించేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,కళాశాలల యాజమాన్యాల నుంచి కూడా విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎలాంటి ఆలస్యం చేయకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల తరఫున,విద్యార్థుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని అన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే నిరసనలకు అనుమతులు నిరాకరించడం సరికాదని విమర్శించారు.విద్యార్థుల హక్కుల కోసం,ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు తోకల శ్రీనివాస్‌రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణంలో అరెస్టు చేసి సికింద్రాబాద్‌లోని గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.పాండు యాదవ్,అడికే జనార్ధన్,సంతు గౌడ్,మధుసూదన్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి,తలారి చిన్న,



అమర్‌రెడ్డి, మాగాణి శివ,పవన్‌సాయి,హర్షవర్ధన్,లంకల సాయిశంకర్‌రెడ్డితో పాటు బీజేపీ,యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలపై పోలీసుల నిఘా..

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: డీఎస్పీ ప్రసన్నకుమార్



**పాపన్నపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు.సోమవారం పాపన్నపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శాంతికమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు.గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుశాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,మండపాల ఏర్పాటుకు ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో అన్ని వర్గాలు,మతాల ప్రజలు పరస్పర సహకారంతో సోదరభావాన్ని చాటాలని కోరారు. గణేష్ నవరాత్రులు,నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112కు సమాచారం అందించాలని సూచించారు.సమావేశంలో సీఐ కృష్ణమూర్తి,ఎస్సై శ్రీనివాస్‌గౌడ్,పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ వద్ద తాతా మధు దిష్టిబొమ్మ దహనం.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతపై అత్యంత హేయంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే శాసనమండలి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ ప్రాంగణంలో తెలంగాణ పీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.మరొకమారు దళితులపై అనుచిత వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.తాత మధుకు చెప్పు చూపిస్తూ ఇలాంటి పునరావృతమైతే నిన్ను చెప్పులతో కొడతామని ఘాటుగా హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో దారిదేవుని ఆలయంలో పూజలు..

ఆఖరి శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు..భక్తుల సందడి





**పాపన్నపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)**ఆఖరిశ్రావణ సోమవారం సందర్భంగా పాపన్నపేట మండలం నార్సింగి గ్రామ శివారులోని దారిదేవుని ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఆలయ పూజారులు దారప్ప,ప్రసాద్ ఆధ్వర్యంలో వేకువజామున గణపతి పూజతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పరమశివుడికి పళ్ల రసాలతో విశేష అలంకరణ, పంచామృత అభిషేకం నిర్వహించగా...అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణతో పాటు రుద్రాభిషేకాలు,బిల్వార్చన,లింగార్చనలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఫిరంగి కృష్ణగౌడ్,అవుసుల రాజుచారి,పులుగం పాండురంగం,దర్జీ సుధాకర్, ఊరటి నాగేష్,గజేందుల నాగభూషణం,గాండ్ల నరసింహులు,దేవా సౌత్ సురేష్,జిన్న ప్రసాద్, సాతల్లి నరసింహులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.టేక్మాల్, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఊరటి అశోక్,పాండరీ,ఉప్పరి అశోక్, మాజీ సర్పంచ్ ప్రమీల గోపాల్‌రెడ్డి,స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి..



**పాపన్నపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒకరు మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.ఆయుఖచికిత్స పొందుతున్న జర్నలిస్టుకు తిరుపతిరెడ్డి ఆపన్నహస్తం..సేవాభావంతో రూ.10వేల ఆర్థిక సాయం.. **మెదక్, సెప్టెంబర్07(సూర్యరేఖ)** ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల దిశ జర్నలిస్ట్ కమ్మరి దేవరాజ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన మానవతా దృక్పథంతో స్పందించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం అందిస్తూ తిరుపతిరెడ్డి చూపుతున్న సేవాభావాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో మండల నాయకులు కుమార్‌గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్,యువజన,విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.వీ విద్యుత్ వైర్‌కు తగిలింది. దీంతో కుమార్‌కు విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.వెంటనే అక్కడున్న వారు అతడిని మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడి భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## జక్కన్నపేట పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**మెదక్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని జక్కన్నపేట ఎంపీయూపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు సోమవారం ఘన సన్మానం నిర్వహించారు.పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సత్యం,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భాస్కర్,కృష్ణ,లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తాత్రేయ కులకర్ణి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దత్తాత్రేయ కులకర్ణి మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు తప్పక లభిస్తుందని అన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,దయానంద్,సీతల్ సింగ్,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమా సింగ్

భద్రతా ఏర్పాట్లపై సమీక్ష..నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశం



**మెదక్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** అర్ధ వార్షిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సోమవారం ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ తనిఖీలో ఈవీఎంల భద్రత,నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. గోదాములోని సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ,ప్రవేశ నియంత్రణ,భద్రతా ప్రమాణాలు,రికార్డుల నిర్వహణను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ,గోదాం నిర్వహణలో నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.తనిఖీలో ఎన్నికల సూపరింటెండెంట్ గఫర్, విభాగాధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై 'చలో అసెంబ్లీ'.. బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్



**మందమర్రి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం నేపథ్యంలో పలువురు బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్‌తో పాటు నాయకులు మీనూగు రమేష్‌ను కాసిపేట పోలీస్ స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్నారు.అలాగే సంతోష్,బాలాజీలను దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అరెస్టు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం.!

1000రోజులు గడిచినా ఆరు గ్యారంటీలు,420 హామీలు ఏమయ్యాయి.?

పాపన్నపేటలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన.. తహశీల్దార్‌కు వినతిపత్రం..



**పాపన్నపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పాపన్నపేటలో నిరసన చేపట్టారు.పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఆరు గ్యారంటీలు,420హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సన్న వడ్లకు బోనస్,యూరియా సరఫరా విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కుమ్మరి జగన్,గురుమూర్తిగౌడ్,శ్రీనాథ్‌రావు, వెంకటేశం,దారబోయిన మల్లేశం,బాబాగౌడ్, కిష్టాగౌడ్,శ్రీనివాస్, బాల్‌రెడ్డి, సిద్దిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి..



**పాపన్నపేట,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒకరు మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం. .మండలంలోని గాజులగూడెం గ్రామానికి చెందిన పుట్టల కుమార్ (35)వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.సోమవారం చిత్రియాల తండా వద్ద కూలీ పనులకు వెళ్లి ఇనుప పైపులను ట్రాక్టర్‌లో లోడ్ చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. కుమార్ ఇనుప పైపును పైకి లేపి ట్రాక్టర్‌లో వేస్తుండగా అది అదుపుతప్పి పైన ఉన్న11కేవీ విద్యుత్ వైర్‌కు తగిలింది. దీంతో కుమార్‌కు విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.వెంటనే అక్కడున్న వారు అతడిని మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడి భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## కనీస వేతనాల సలహా మండలి నుంచి సీఐటీయూను తొలగించడం దుర్మార్గం..

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలి



**నాచారం,సెప్టెంబర్07(సూర్యరేఖ)**కనీస వేతనాల సలహా మండలి నుంచి సీఐటీయూ ప్రాతినిధ్యాన్ని తొలగించడం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరికి నిదర్శనమని సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. కనీస వేతనాలు, పీఎఫ్,ఈఎస్ఐ,ట్రస్టులు తదితర కార్మిక సంక్షేమ సంస్థల్లో సీఐటీయూ,ఏఐటీయూసీ,ఐఎన్‌టీయూసీ వంటి కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని ఏకపక్షంగా తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గానికి అన్యాయం చేస్తోందని సీఐటీయూ నాయకుడు పి.గణేష్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సీఐటీయూ కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ ఫుడ్స్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పి.గణేష్ మాట్లాడుతూ...కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే సంస్థల్లో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం ఎంతో కీలకమని అన్నారు.కార్మిక సంఘాల గొంతును అణచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రమేష్,మహేష్,రాహుల్,రూపేష్, అక్బర్,దేవగన్,కుర్దుస్,మనీష్,సోనీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సీతాఫల్మండి చౌరస్తాలో బీఆర్ఎస్ నిరసన







**సికింద్రాబాద్,సెప్టెంబర్07 (సూర్యరేఖ)**అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించకుండా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ పిలుపుమేరకు సీతాఫల్మండి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సమావేశమైన అనంతరం నాయకులు సీతాఫల్మండి చౌరస్తాకు చేరుకుని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.అనంతరం అక్కడి నుండి మారేడ్‌పల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ,తదుపరి తెలంగాణ భవన్ కు బయలుదేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి సారించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విశ్వకర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు వేములవాడ మహాత్మాచారి,సుంకు రామ్‌చందర్,కరాటే రాజన్న, మాజీ కార్పొరేటర్లు సీతాఫల్మండి డివిజన్ సామెల హేమ,బౌద్ధ నగర్ డివిజన్ కంది శైలజ,మెట్టుగూడ డివిజన్ రాసూరి సునీత,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్,బిజ్జంకి రాజేష్,జగన్,శైలేందర్, అంజన్న ,అశ్విన్,కృష్ణ,బాలాజీ,రాంబాబు,మారెపల్లి రవి,లల్లు భాయ్,అస్గర్ అలీ,రాణి,సుజాత, జియావుద్దీన్,సద్దాం,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యేల అవమానంపై బీఆర్ఎస్ నిరసన పిలుపు..


తీగుళ్ళ పద్మారావుగౌడ్ శాంతియుత ధర్నాలు, రాస్తారోకోలకు పిలుపు



**సికింద్రాబాద్ ,సెప్టెంబర్07 (సూర్యరేఖ)** సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు, కార్యకర్తలకు శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావుగౌడ్ సూచన మేరకు సోమవారం అసెంబ్లీలోఏపార్టీకి చెందిన శాసనసభ్యుల పట్ల అధికార పక్షం అగౌరవంగా ప్రవర్తించింది. ఎమ్మెల్యేలను సైతం అసెంబ్లీకి హాజరుకానివ్వని తీరును నిరసిస్తూ,వెంటనే నియోజకవర్గంలోని అన్ని ముఖ్యకేంద్రాల్లో మాజీ కార్పొరేటర్లు,నేతలు, కార్యకర్తలు శాంతియుతంగా ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించి మన ప్రజాస్వామ్య నిరసనను తెలియజేయాలని తీగుళ్ళ పద్మారావ గౌడ్ తెలిపారు

# పెండింగ్ పనులను వేగవంతం చేయాలి




అధికారులకు జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఆదేశం

వినాయక చవితి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ):** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు,పౌర సేవలు,రాబోయే వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజినీరింగ్,పట్టణ జీవవైవిధ్య,పారిశుధ్య,ఇతర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ జోన్ పరిధిలో కొనసాగుతున్న అన్ని రకాల ఇంజినీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా వేగవంతం చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని,పనుల నాణ్యతను అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్పష్టం చేశారు.కాంట్రాక్టర్లు చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత ప్రమాణాల మేరకు పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు.నగర సుందరీకరణలో భాగంగా పట్టణ జీవవైవిధ్య విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మొక్కల పెంపకం,పార్కుల నిర్వహణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.పార్కుల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని అన్నారు.రాబోయే వినాయక చవితి,గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి జోన్ పరిధిలో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు.వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు,రోడ్ల మరమ్మతులు,పారిశుధ్య నిర్వహణ,తాగునీటి సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని తెలిపారు.పండుగ సందర్భంగా భక్తులు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను సంబంధిత విభాగాలు సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,పౌరులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.వివిధ విభాగాల మధ్య సమన్వయం పెంచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ స్పష్టం చేశారు.

# హామీల అమలుపై బీఆర్ఎస్ వినతి..





ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మందమర్రి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మందమర్రిలో నిరసన చేపట్టారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పట్టణ, మండల,క్యాతన్‌పల్లి మున్సిపల్ పరిధికి చెందిన నాయకులు పాలచెట్టు ప్రాంతం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు,రైతులు,రైతు కూలీలు, విద్యార్థులు,నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు, ఆటో డ్రైవర్లు తదితర వర్గాలకు సంబంధించిన హామీలను అమలు చేయాలని కోరారు.ముఖ్యంగా రైతు భరోసా,పంటలకు బోనస్,ఎరువుల సరఫరా, ఉచిత విద్యుత్,రైతు కూలీలకు ఆర్థిక సహాయం వంటి అంశాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,వివిధ వర్గాలకు సంబంధించిన సంక్షేమ హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని నాయకులు సూచించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే సందర్భంలో రాజకీయ నాయకులపై కేసులు,వేధింపులు లేకుండా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ,మండల నాయకులు,క్యాతన్‌పల్లి మున్సిపల్ నాయకులు, టీబీజీకేఎస్ ప్రతినిధులు,వార్డు అధ్యక్షులు, యువజన,విద్యార్థి,సోషల్ మీడియా విభాగాల నాయకులు,మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## తాత మధు వెంటనే క్షమాపణ చెప్పాలి..

దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు:

టీపీసీసీ కార్యదర్శి దాడిగ సందీప్ రాజ్

చిలకలగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన..



**సికింద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** అసెంబ్లీ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ కార్యదర్శి దాడిగ సందీప్ రాజ్ అన్నారు. చిలకలగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని తాత మధు వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సందీప్ రాజ్ మాట్లాడుతూ... బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి దళిత స్పీకర్‌ను,మహిళా సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.తాత మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత సమాజానికి,మహిళా లోకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలు, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన తాత మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తాత మధు వ్యాఖ్యలను తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలని కోరారు.ప్రజాప్రతినిధిగా, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని సందీప్ రాజ్ విమర్శించారు.తాత మధు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పకపోతే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్యాంసుందర్,చిలకలగూడ డివిజన్ అధ్యక్షుడు జహంగీర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిల్పాచారి,చక్రధర్, బచ్చి,డీసీసీ వైస్ చైర్మన్ వివేక్,సికింద్రాబాద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ చింతల రాజేందర్, వైస్ చైర్మన్ చక్రపాణి,వరలక్ష్మి,రామలీల,ఉమ తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేద ఎరుకల కుటుంబాన్ని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**


ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఫిర్యాదు

న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తాం



**దామరగిద్ద,సెప్టెంబర్07(సూర్యరేఖ):** తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు,నారాయణపేట జిల్లా అధ్యక్షుడు పాతపల్లి నరసింహ ఆధ్వర్యంలో సోమవారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి నారాయణపేట జిల్లా మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రుద్రసముద్రం గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్య,తండ్రి రాజన్న,80 సంవత్సరాలుగా అదే గ్రామంలో మట్టి గోడలతో నిర్మించిన ఇంట్లో భార్యాపిల్లలతో కలిసి నివసిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన సర్పంచ్,కొంతమంది బీసీ నాయకులు కలిసి ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని,ఇల్లు ఉన్న స్థలం తమది కాదని,గ్రామకంఠానికి చెందిన భూమి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండాబాధిత కుటుంబాన్ని గ్రామంలో లేకుండా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబాన్ని బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్,ఆర్డీవో, తహసీల్దార్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు నివాస హక్కుకు సంబంధించి సమస్యను పరిష్కరించాలని కోరారు. నిరుపేద ఆదివాసీ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాతపల్లి నరసింహ ,క్రిష్టప్ప,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం






బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు


ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం

**దామరగిద్ద,సెప్టెంబర్07(సూర్యరేఖ):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్ఆర్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు యాదగిర్ క్యాంపు కార్యాలయం నుంచి నారాయణపేట జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించను న్నట్లు దామరగిద్ద మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులకు నెలకు రూ. 4వేలు,వికలాంగులకు రూ. 6వేలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం,కేసీఆర్ కిట్లు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయనున్నారు. అనంతరం దామరగిద్ద మండల కేంద్రంలోని మద్దెలబీడ్ మాజీ సర్పంచ్ బాలప్ప తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వతుగుండ్ల సత్యనారాయణరెడ్డి తండ్రి మృతి చెందడంతో వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నట్లు వెల్లడించారు. తదుపరి దామరగిద్ద మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని మండల సమస్యలపై అధికారులకు వినతిపత్రం సమర్పించ నున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటలకు నిర్వహించే పార్టీ నాయకుల కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దామరగిద్ద మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# నస్కల్‌కు యథావిధిగా మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యం కల్పించాలి..

**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** నస్కల్ గ్రామానికి గతంలో మాదిరిగానే రోజుకు మూడు ట్రిప్పుల ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పెద్ద నిజాంపేట మండల కేంద్రం నుంచి బీబీపేట, తుజాల్‌పూర్,నస్కల్ గ్రామాల మీదుగా సిద్దిపేట వరకు బస్సు సర్వీసు నడిపించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో కామారెడ్డి బస్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజాంపేట మీదుగా కొమురవెల్లి దేవస్థానం వరకు నడిచేదని గ్రామస్థులు తెలిపారు. అయితే గత వారం రోజులుగా బస్సు రూట్‌ను మార్చి బీబీపేట నుంచి రాంపూర్, భూంపల్లి గేటు మీదుగా సిద్దిపేటకు నడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నస్కల్ గ్రామానికి ప్రస్తుతం ఉదయం,సాయంత్రం మాత్రమే బస్సు సౌకర్యం ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు పైచదువుల కోసం, ఉద్యోగులు,వ్యాపారులు నిత్యావసర పనుల కోసం సిద్దిపేట తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామస్థుల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీబీపేట, తుజాల్‌పూర్,నస్కల్, పెద్ద నిజాంపేట గ్రామాల మీదుగా సిద్దిపేట వరకు రోజుకు మూడు ట్రిప్పుల బస్సు సర్వీసును యథావిధిగా నడిపించాలని కోరుతున్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి..






నాగరాజుగౌడ్ నస్కల్ గ్రామస్తుడు..

నస్కల్ గ్రామానికి చెందిన నాగరాజుగౌడ్ మాట్లాడుతూ...కామారెడ్డి బస్ డిపో అధికారులు గతంలో నడిపించిన విధంగానే బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు. గ్రామాల నుంచి నిత్యం వ్యాపారులు,ఉద్యోగులు సిద్దిపేటకు వెళ్తుండటంతో పాటు విద్యార్థులు పైచదువుల కోసం ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు స్పందించి బీబీపేట, తుజాల్‌పూర్, నస్కల్, పెద్ద నిజాంపేట మీదుగా సిద్దిపేటకు రోజుకు మూడు ట్రిప్పుల బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఆయన కోరారు.

# రాజేంద్రనగర్ మన్నా చర్చి లో రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ జ్ఞాపకార్థ కూడిక





**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ప్రేమ కలిగిన వ్యక్తి అని మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి అన్నారు. రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టర్ గా సేవలందిస్తూ..ఇటీవల దేవునిలో నిద్రించిన రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ జ్ఞాపకార్థ కూడిక సోమవారం మన్నా చర్చిలో జరిగింది.రెవరెండ్ జాన్ మోజెస్ సతీమణి సిస్టర్ సీహెచ్ ప్రభావతి,కుమారులు జాన్ సామ్యూల్,జాన్ సుందర్ పాల్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థన సమావేశానికి మన్నా మినిస్ట్రీస్ తెలంగాణ రీజినల్ వైస్ ప్రెసెడింట్ రెవరెండ్ సీహెచ్ భాస్కర్ రావు అధ్యక్షత వహించారు.పూర్వం మంచిగా సేవ జరిగి 26సంవత్సరాల క్రితం శిథిలమైన స్థితిలో ఉన్న చర్చి పరిస్థితులను బాగు చేయడానికి మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి ద్వారా రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ను రాజేంద్రనగర్ కు పంపించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ లో రెవరెండ్ జాన్ మోజెస్ అద్భుతమైన సేవ జరిగించారని గుర్తు చేసుకున్నారు. నాయకత్వం అన్నా,దేవుని సేవ అన్నా ఆయనకు ఎనలేని ఇష్టం అని గుర్తు చేసుకున్నారు.నమ్మకమైన దేవుని సేవకుడని,ప్రేమించే మనస్సున్న వారని రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ గురించి గుర్తు చేసుకున్నారు.జ్ఞాపకార్థ కూడిక లో పాల్గొన్న రాక్ చర్చి సీనియర్ పాస్టర్ సిస్టర్ పి.విజయ దీవెన్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ సతీమణి సిస్టర్ సీహెచ్ ప్రభావతి,కుమారులు జాన్ సామ్యూల్, జాన్ సుందర్ పాల్ లకు ఆదరణ కలిగించే మాటలు తెలియజేశారు.వారి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో దేవుని సేవ మరింత గొప్పగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ పెంతకోస్టల్ హోలినెస్ చర్చ్ ప్రిసైండింగ్ బిషప్ డాక్టర్ బి.ఎస్ మోజెస్ కుమార్ మాట్లాడుతూ...రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ దేవుని లో నిద్రించి పరలోక రాజ్యంలో ఆయన దేవుని సన్నిదిలో ఉన్నారన్నారు .ఆయనను జ్ఞాపకం చేసుకుంటు ఏర్పాటు చేసిన సమావేశంలో మనమందరం దేవుణ్ణి స్థుతించడానికి అవకాశం కలిగిందన్నారు.విడిచి వెళ్లిన కుటుంబానికి దేవుడే అండగా ఉంటారని ప్రార్థన చేశారు.కుటుంబాన్ని ధైర్య పరుస్తు సిస్టర్ సీహెచ్ ప్రభావతి కి దేవుని ఆదరణ ఎలా ఉంటుందో తెలియజేసే తాను రాసిన పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు.జ్ఞాపకార్థ కూడిక సందర్భంగా కుటుంబ సభ్యులు జాన్ సామ్యూల్,జాన్ సుందర్ పాల్, సిస్టర్ కృపాకుమారి, గ్లాడీ ప్రేంసన్, డానీ ప్రేంసన్ లతో పాటు చర్చి సభ్యులు రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ తో ఉన్న అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు.సమావేశంలో మన్నా మినిస్ట్రీస్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పీఎస్ డేవిడ్,నాయకులు రెవరెండ్ సంజీవ,రెవరెండ్ దేవానంద్, విజయనగరానికి చెందిన రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం,రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కె నతానియేల్, రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ లతో పాటు మన్నా మినిస్ట్రీస్ కు చెందిన పాస్టర్లు,రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ కు చెందిన పాస్టర్లు,రాజేంద్రనగర్ పాస్ట రమ్మల ఫెలోషిప్ కు చెందిన పాస్టరమ్మ లు,మన్నా చర్చ్ విశ్వాసులు,బంధువులు,స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు కూలీల హక్కుల కోసం ఐక్య ఉద్యమం అవసరం..

**ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి..**



**కారేపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)**అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు కొల్లి సత్యనారాయణ,విప్లవ్ కుమార్ పిలుపునిచ్చారు .మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఖమ్మం నగరంలో సెప్టెంబర్ 28న బహిరంగ సభ,29,30 తేదీల్లో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొల్లి సత్యనారాయణ,విప్లవ్ కుమార్,సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ...దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. రైతులు,వ్యవసాయ కూలీలకు అనుకూలంగా కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.పంటల ప్రణాళికపై ప్రభుత్వాలకు సరైన ముందుచూపు లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఒప్పందాలను రద్దు చేసి దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలకు రైతులు,కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మేకల సుగుణరావు,పావెల్, ఎస్.వెంకటేశ్వర్లు,కట్టెల మల్లేష్,బసవయ్య,కొల్లి నాగేశ్వరరావు,అప్పారావు, వెంకటేశ్వర్లు,ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ,పీవైఎల్, పీవోడబ్ల్యూ సంఘాల ప్రతినిధులు లక్ష్మక్క, జానకి, వై.ప్రకాష్,ఎం.గిరి,కోల లక్ష్మీనారాయణ,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో కార్డెన్ సెర్చ్ ..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాజీవ్ నగర్ కాలనీలో స్థానిక పోలీసులు సోమవారం సాయంత్రం 6గంటలకు కార్డెన్ సర్చ్ నిర్వహించారు.గార్డెన్ సెర్చ్ లో భాగంగా 11బైక్ లను స్వాధీనపరచుకొని వాటి ధ్రువపత్రాలను పరిశీలించాక తిరిగి వాహన యజమానులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి మాట్లాడుతూ...ప్రజల భద్రత కొరకే ఈ గార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని,నంబర్ ప్లేట్,ధ్రువపత్రాలు లేని వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు.గాంజా,డ్రగ్స్ సేవించడం,అమ్మడం,కొనడం లాంటివి చట్టరీత్యా నేరమని ఇలాంటి చట్ట వీరుద్ద కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,అనుమానీతులు క్రొత్తవారుఎవరైనా కనపడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. తదుపరి జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ...అత్యవసర సమయంలో సమాచారం ఇవ్వాలని లేదా 112నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.గతంలో లాగా ఎవరైనా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే గంటల సమయం వృధా అయ్యేదని,ఇప్పుడు అలా కాకుండా పోలీసులు ఇంటి వద్దకు వచ్చి ఎఫ్ఐఆర్ రాసుకునేటటువంటి వెసులుబాటును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,ఈ అవకాశాన్ని అత్యవసర సమయాలలో బాధితులు వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సీఐతోపాటు 40మంది సిబ్బంది పాల్గొని కార్డెన్ సెర్చ్ తోపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


## స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపు..

**అక్టోబర్ 7వరకు క్లెయిమ్‌లు,అభ్యంతరాలకు అవకాశం..**

**నవంబర్ 9న తుది ఓటరు జాబితా..**



PRESS NOTE

The Election Commission of India has revised the schedule for Special Intensive Revision in the State as under:-

| Sl. No. | Activities | Existing Schedule | Revised Schedule |
| --- | --- | --- | --- |
| 1 | Period for filing Claims and Objections | 17.08.2026 to 16.09.2026 | 17.08.2026 to 07.10.2026 |
| 2 | Notice Phase / Disposal of Claims and Objections | 17.08.2026 to 15.10.2026 | 17.08.2026 to 05.11.2026 |
| 3 | Final Publication | 19.10.2026 | 09.11.2026 |

Sd/-
Chief Electoral Officer,
Telangana

**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. ఓటరు జాబితాలో పేరు,వివరాల్లో తప్పులు ఉన్నవారు సరిచేసుకునేందుకు, పేర్లు లేకపోతే చేర్చేందుకు,అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు అక్టోబర్7వరకు అవకాశం కల్పించింది. గతంలో ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది.సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చిన నోటీసులు,దావాలు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5లోగా పరిష్కరించనున్నారు. అనంతరం నవంబర్ 9న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు.గడువు పొడిగింపుతో ఓటర్లకు మరో అవకాశం లభించినట్లయింది.ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు,పేరు,తండ్రి పేరు, వయస్సు,చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.అవసరమైన పత్రాలను సమర్పించి తమ అభ్యంతరాలు,దావాలను గడువులోగా నమోదు చేసుకోవాలి.ఓటర్లకు సహాయం అందించేందుకు ఎన్నికల అధికారులు సహాయ కేంద్రాలను కొనసాగించనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి అవసరమైన సహాయం అందించాలని కూడా అధికారులను ఆదేశించారు.ఈ వార్తను బెల్లంపల్లి/మంచిర్యాల జిల్లా స్థానిక వార్తగా, ప్రజలకు ఏ పత్రాలు అవసరం, ఎక్కడ దరఖాస్తు చేయాలి అనే వివరాలతో మరింత ఉపయోగకరంగా కూడా మార్చవచ్చు.

## కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి..




**నెన్నెల,సెప్టెంబర్07(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు సోమవారం నెన్నెల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల కార్యక్రమంలో కాంగ్రెస్ హామీల అమలుపై వినతిపత్రం అందజేశారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500ఆర్థిక సాయం,తులం బంగారం,స్కూటీ,రైతులకు రైతు భరోసా,పంటలకు బోనస్,24గంటల ఉచిత విద్యుత్,రైతు కూలీలకు ఏటా రూ.12వేల సాయం అందించాలని కోరారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు,నిరుద్యోగులకు భృతి,ఉద్యోగాలు,ఉద్యోగ నియామక పంచాంగం అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని,వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ.4వేల పింఛన్ అందించాలని కోరారు.ఆటో కార్మికులకు ఏటా రూ.12వేల సాయం, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని,హామీల అమలుపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నెన్నెల సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకులు సంగతి రామ్‌చందర్,సున్నం రాజు,బోనత్ మధుకర్,అశోక్ గౌడ్,అంజన్న,శివ ప్రసాద్,సుగుణయ్య,నారాయణ, మల్లేష్, శ్రావణ్, కృష్ణస్వామి,శ్రీశైలం,తాజ్,భాస్కర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన నాయకులకు సన్మానం..

**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా సుంకరి కృష్ణ,కార్యదర్శిగా ఎలగం శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా సోమవారం వారిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ తన నివాసంలో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొంగల రాజుకుమార్,ఆవుల కొమురయ్య, కుమార్,తాడిశెట్టి సురేష్,సత్యనారాయణ, బొమ్మకంటి చంద్రయ్యతో పాటు భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు,కార్మికులు పాల్గొన్నారు.



Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713